మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 221
పేజీలు : 3
మంగళవారం 10 మార్చి, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఇరాన్ లీడర్‌గా
# ఖమేనీ మొజ్తాబా ఖమేనీ

**టి మీడియా ,మార్చి 9 , ఇరాన్ :**



ఇరాన్ తమ దేశ నూతన సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. కొత్త సుప్రీం లీడర్‌గా అయతొల్లా ఖమేనీ తనయుడు మొజ్తాబా ఖమేనీని ఎన్నుకున్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. 56 ఏళ్ల అయతొల్లా సయ్యద్ మొజ్తాబా హొస్సేని ఖమేనీ అలియాస్ మొజ్తాబా ఖమేనీ ఇరాన్‌కు మూడో సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యాడు. మొజ్తాబాను ఇరాన్ అసెంబ్లీ నిపుణుల బృందం ఎన్నుకుంది. ఇందులో 88 మంది ఇస్లాం మత గురువులు ఉంటారు. వీరందరూ కలిసి ఆదివారం సమావేశమై కొత్త సుప్రీం లీడర్ కోసం చర్చ జరిపారు. మెజారిటీ సభ్యులు మొజ్తాబా వైపు మొగ్గు చూపారు. కొందరు సభ్యులు వారసత్వ నాయకత్వాన్ని వ్యతిరేకించినప్పటికీ.. మెజారిటీ ఉండటంతో మొజ్తాబానే ఎన్నుకున్నారు. ఒకవైపు ఇరాన్‌పై దాడులు కొనసాగుతున్నా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ కొత్త లీడర్ ఎంపికను ఇరాన్ పూర్తి చేసింది. అతడు, ఎప్పటినుంచి బాధ్యతలు స్వీకరిస్తారో తెలియరాలేదు. మొజ్తాబాకు విదేశాల్లో భారీగా ఆస్తులున్నాయి. అతడికి లండన్‌లో దాదాపు 2,500 కోట్లకుపైగా ఆస్తులున్నట్లు అంచనా. కెన్సింగ్‌టన్ ప్యాలెస్‌లో అతడికి ఖరీదైన అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. 2014 నుంచి లండన్‌లో ఆస్తులు కలిగి ఉన్నాడు. అక్రమ చమురు అమ్మకాల ద్వారా ఇదంతా సంపాదించినట్లు ప్రచారం జరుగుతోంది.ఇక ఇటీవలి పరిణామాల నేపథ్యంలో లండన్‌లోని అతడి ఆస్తులపై ఇజ్రాయెల్, అమెరికా నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. అతడి ఆస్తులకు భద్రతాపరమైన ముప్పు ఉందని నిపుణులు అంచనావేస్తున్నారు. మరోవైపు మొజ్తాబా ఎంపికను అమెరికా, ఇజ్రాయెల్ అంగీకరించడం లేదు. కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకునేముందు తమ అనుమతి తీసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. అలాగే కొత్త లీడర్ ఎవరైనా సరే అంతం చేస్తామని ఇజ్రాయెల్ ఇదివరకే ప్రకటించింది.

# చమురు సంపద కోసమే ఈ యుద్ధం



## కబ్జా చేసేందుకు అమెరికా కుట్ర
## విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ

**టి మీడియా ,మార్చి 9 ,ఢిల్లీ బ్యూరో :**



అమెరికాపై ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. తమ దేశాన్ని ముక్కలు చేయాలని అమెరికా కుట్ర పన్నిందని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ ఆరోపించారు. ఇరాన్‌కుచెందినఅపార చమురు సంపదపై నియంత్రణ కోసమే అమెరికా ఈ యుద్ధం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌ను బలహీనపర్చి, దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించడమే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు దేశాలు కలిసి దాడులు చేయడానికి ముందు కూడా, చాలా విడతల దౌత్య చర్చల్లో ఇరాన్ పాల్గొందని ఇస్మాయిల్ బఘయీ గుర్తుచేశారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయెల్‌లు తమ సైనిక చర్యను సమర్థించుకునేలా ప్రకటనలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇస్మాయిల్ బఘయీకామెంట్స్ చేశారు.

**చమురునూ కబ్జా చేసే కుట్ర**

దేశాన్ని కాపాడుకునేందుకు పోరాడుతూనే ఉంటాం మా దేశ భూభాగాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు మేం పోరాడుతూనే ఉంటాం. శత్రుదేశాలు చేస్తున్న క్రూరమైన దాడులను ఎదుర్కొని తీరుతాం. ఇజ్రాయెల్‌కు సాయం చేసేందుకే ఈ యుద్ధంలోకి దిగామని అమెరికా బహిరంగంగానే ఒప్పుకుంది. ఈవిషయాలన్నీ ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యాయి. ఇరాన్ ప్రజలూ ఇవన్నీ గ్రహించారు" అని ఇస్మాయిల్ బఘయీ తెలిపారు.

**కొత్త సుప్రీం లీడర్ ముజ్తబా వైఖరిపై సస్పెన్స్**

ఇక ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా అయతుల్లా అలీ ఖమేనీ కుమారుడు ముజ్తబా ఖమేనీ (56) ఎంపికయ్యారు. ఇరాన్ షియా మతపెద్దల కమిటీ ఈమేరకు ఏకగ్రీవ నిర్ణయాన్ని తీసుకుంది. ఇరాన్‌లో 1979లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. తొలి సుప్రీం లీడర్‌గా అయతుల్లా రూహుల్లా ఖమేనీ నియమితులు అయ్యారు. రెండో సుప్రీం లీడర్‌గా అయతుల్లా అలీ ఖమేనీ పనిచేశారు. ఇప్పుడు ఈ ఛాన్స్ ముజ్తబా ఖమేనీకి లభించింది. ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ చేసిన ఆకస్మిక వైమానిక దాడిలో అయతుల్లా అలీ ఖమేనీ చనిపోయారు. తన తండ్రి అలీ ఖమేనీ హత్యకు కారణమైన అమెరికా, ఇజ్రాయెల్‌లను ముజ్తబా ఖమేనీ ఎలా ఎదుర్కొంటారు? రాబోయే రోజుల్లో ఎలాంటి సైనిక వ్యూహాలను అమలు చేస్తారా? తన పరిధిలోని కీలక సైనిక విభాగమైన ఐఆర్‌జీసీని ఎలా నడుపుతారు? అరబ్ దేశాల విషయంలో ఆయన వైఖరి ఎలా ఉంటుంది? అనే దానిపై సస్పెన్స్ నెలకొంది.

## చమురు ధరలు పైపైకి

ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతిదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇరాన్‌లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ పరిధిలోని హార్ముజ్ జలసంధి మీదుగా ఆయిల్ ట్యాంకర్లు, నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ప్రతికూల పరిణామం ప్రభావం సామాన్య ప్రజలపైనా పడనుంది. నిత్యావసరాల ధరలు, వంటగ్యాస్ ధరలు పెరిగ్గ అవకాశాలు ఉన్నాయి.

## పోలీసు అధికారులు
# అప్‌గ్రేడ్ కావాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- మెరుగైన సేవలందించటం ద్వారా గౌరవం

**టి మీడియా ,మార్చి 9 ,హైదరాబాద్ బ్యూరో :**



ఏ సమస్య వచ్చినా ప్రజలు మొదట చూసేది పోలీసుల వైపేనని ప్రజలకు మెరుగైన సేవలందించటం ద్వారానే పోలీసుశాఖకు గౌరవం పెరుగుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి నేరాలు కొత్త కొత్త మార్గాల్లో జరుగుతుండటంతో పోలీసులకు సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. పోలీసు అకాడమీలో పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడారు.మనకున్న రిసోర్సుల ద్వారా మాత్రమే టెక్నికల్ ఛాలెంజ్‌ను అధిగమించగలమని, సమస్యను అర్థం చేసుకుంటే సగం పరిష్కారమార్గం దొరికిందని, రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయని, దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ దేశ జీడీపీకి 5 శాతం వాటాను అందిస్తోందని పేర్కొన్నారు. దేశ జీడీపీకి తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని స్పష్టం చేశారు.

**పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలి**

దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని రేవంత్ రెడ్డి తెలిపారు. బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందన్న సీఎం ముంబయి, చెన్నై నగరాలు వరద సమస్యను ఎదుర్కొంటున్నాయని అన్నారు. పాలకులకు దూరదృష్టి లేకపోవటం వల్లే ఇలాంటి సమస్య వస్తోందని పేర్కొన్నారు. 24 గంటల్లో 2 సె.మీ. వర్షపాతాన్ని మాత్రమే తట్టుకునే డ్రైనేజీ వ్యవస్థ మన నగరాలకు ఉందని, ఏ సమస్య వచ్చినా ప్రజలు మొదట చూసేది పోలీసుల వైపే అని, టెక్నాలజీలో మార్పుల వల్ల నేరాల స్వభావం కూడా మారిపోయిందని చెప్పారు, భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని, కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలని సూచించారు.

# రాజ్యసభ ఎంపీలుగా
## అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవం

**టి మీడియా ,మార్చి 9 ,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ నుంచి రాజ్యసభకు ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు అభిషేక్? మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈరోజు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగానే ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. దీంతో ఈనెల 16న నిర్వహించాల్సిన ఎన్నికల పోలింగ్ కూడా నిర్వహించాల్సిన పనిలేకుండా పోయింది.

**రెండోసారి ఎంపీగా సింఘ్వీ**

కాంగ్రెస్ పార్టీ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సాయన్న నామినేషన్ వేశారు. నిబంధన ప్రకారం పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో స్క్రూటినీ దశలోనే సాయన్న నామినేషన్ తిరస్కరణకు గురైంది. కాంగ్రెస్ తరఫున బరిలో దిగిన ఇద్దరు ఏకగ్రీవం కావడానికి మార్గం మరింత సుగమం అయింది. అభిషేక్ మను సింఘ్వీ దేశంలో అత్యంత సీనియర్ న్యాయవాదుల్లో ఒకరు. ఏఐసీసీ కోటా కింద తెలంగాణ నుంచి మరొకసారి ఆయనకు కాంగ్రెస్ అవకాశం కల్పించింది. వేం నరేందర్ రెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో నరేందర్? రెడ్డికి రాజ్యసభ ఎంపీ పదవి రావడానికి ముఖ్యమంత్రే ప్రధాన కారణమని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**లాబీయింగ్ జరిగినా నమ్మిన వ్యక్తికే ఛాన్స్**

వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి దిగే వరకు సీఎం సలహాదారుగా కొనసాగారు. నామినేషన్ నిబంధనల మేరకు ఆయన ముఖ్యమంత్రి సలహాదారు పదవికి రాజీనామా చేసి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్? పార్టీలో భారీ సంఖ్యలో ఏకంగా 16 మంది ఆశావహులు ఉన్నప్పటికీ వేం నరేందర్ రెడ్డినే అదృష్టం వరించింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌లు అంతా ముక్తకంఠంతో మద్దతు పలకడంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు అయ్యేట్లు చేశారు.

**ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపు** వేం నరేందర్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామవాసి. 67 ఏళ్ల వయస్సున్న నరేందర్? రెడ్డికి రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. 2004లో


మిగతా 3లో..

# పరిపాలనలో సంస్కరణలు

- సీఎం చంద్రబాబు

**టి మీడియా ,మార్చి 9 ,అమరావతి బ్యూరో :**

వైఎస్సార్సీపీ పాలకుల విధ్వంసంతో నష్టపోయిన ఏపీని పునర్నిర్మాణం చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నట్లు చెప్పారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్?ను సూపర్ హిట్ చేసి చూపించామని, విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సంక్షేమం వైపుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, పరిపాలనలో సంస్కరణలు, అన్ని ప్రాంతాల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన గురించి వివరించారు. నెయ్యి కల్తీతో పాటు వైఎస్సార్సీపీ చేసిన పాపాలని సభ ముందుంచారు. ఇలాంటి వారి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడటం ద్వారా సీఎం చంద్రబాబు తన ప్రత్యేకత చాటుకున్నారు. భావితరాల భవిష్యత్ నిర్ణయించేలా చర్చలు, నిర్ణయాలు జరిగాయని విపక్ష పార్టీ సభకు హాజరు కాకుండా ప్రజా సమస్యల్ని వదిలేసినా 5 కోట్ల ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తే మాత్రమే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటని మండిపడ్డారు. ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయని ఇవన్నీ తెలికుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మంది గెలవటం ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా అభివర్ణించారు.



**పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా ఏంటి**

విపక్షం ఇప్పుడు రప్పా రప్పా రాజకీయం చేస్తోందని పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా అనటం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంస యాత్రలు, టైర్ల కింద మనుషుల్ని తొక్కించటాలు, పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలపై మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పరామర్శించటాన్ని తప్పుబట్టారు. కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటన్నారు. పోస్టుమార్టానికి కారకులైన వారు పోస్టుమార్టానికే వెళ్తారని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవటం సరికాదన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించదని అన్నారు.అగమ్య గోచరంగా మారిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి నిర్మించేలా రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో 92 కేంద్ర పథకాల్లో 85 ఆగిపోయాయని ఆరోపించారు. జల జీవన్ మిషన్?లో రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లకు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారని ఐదేళ్ల కాలంలో కేవలం రూ.2500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని దుయ్యబట్టారు. గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని 12, 13 శాతాలకు వడ్డీలకు తెచ్చి ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కూటమి వచ్చాక రూ.43,298 కోట్ల విలువైన అప్పులపై వడ్డీలు తగ్గించి రూ.328 కోట్లు ఆదా చేశామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు.

**మూడేళ్లలో రాజధానికి ఓ రూపు**

పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది జూన్ నాటికి జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా చేపట్టామని సీఎం వెల్లడించారు. కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్?లో పెట్టామని మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల నాటికి ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని క్వార్టర్లలో ఉంటారన్నారు. అలానే ఉగాదికి 3 లక్షల మంది పేదలు గృహ ప్రవేశాలు చేస్తారన్నారు. రాష్ట్రానికి నీటి భద్రత అనేది అత్యంత ముఖ్యమైన అంశమని గడిచిన 20 నెలల్లో దీనికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూగర్భజలాలు 2.96 మీటర్ల మేర పెరిగేలా చర్యలు చేపట్టామన్నారు. గత పాలకులు రూ.32 వేల కోట్ల కరెంటు ఛార్జీల భారం ప్రజలపై మోపారని, తాము రూ.4420 కోట్ల మేర ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.వైట్ కాలర్ నేరాలు, సైబర్ నేరాలు కట్టడికి చర్యలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు. సోషల్ మీడియాలో సైకోలు ఆరాచకం చేస్తున్నారని దాన్ని నియంత్రిస్తామన్నారు. మావోయిస్టులను కట్టడి చేసి, ఫాక్షనిజం రూపుమాపటం ద్వారా ప్రగతి సాధించామని తెలిపారు. తిరుమల లడ్డూ విషయంలో దేశ వ్యాప్తంగా హిందూసమాజం, ప్రముఖులు వ్యతిరేకించినా వైఎస్సార్సీపీ కనీసం క్షమాపణ చెప్పకపోవటాన్ని ఆక్షేపించారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా? అని ప్రశ్నించారు. ఇదే అంశంపై శాసనమండలిలో గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీశారని విమర్శించారు.

**3 ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు**

స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని, 3 ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళలని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలని, అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వ్యక్తిగత ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి, పార్టీలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. కూటమిగా 2029లోనూ మనం అంతా గెలవాలని, విజన్ 2047 లక్ష్యాలను సాధించుకోవాలని స్పష్టం చేశారు.

## నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్

**టి మీడియా ,మార్చి 9 ,ఢిల్లీ బ్యూరో :**



దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్? రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి

3లో..

## తొక్కిసలాట కేసు..విజయ్‌కి సీబీఐ సమన్‌లు

**టి మీడియా ,మార్చి 9 , చెన్నై :**



కరూర్ తొక్కిసలాట కేసులో టీవీకే పార్టీ అధినేత , నటుడు విజయ్ కి సీబీఐ మరోసారి సమన్లు జారీచేసింది. మార్చి10న విచారణకు హాజరుకావాలని సూచించింది. కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ లో విజయ్ నిర్వహించిన ప్రచారసభలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే దర్యాప్తు సంస్థ విచారణకు హాజరుకావాలని సమన్లు జారీచేసింది. కరూర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండటంతో విచారణలో భాగంగా విజయ్ ఇప్పటికే పలుమార్లు ఢిల్లీలోని దర్యాప్తు కార్యాలయానికి హాజరయ్యారు. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలపై విజయ్ స్పష్టతనివ్వాల్సి ఉండటంతో అతడికి మరోసారి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.ర్యాలీ సమయంలో జనసమూహ నిర్వహణ ఏర్పాట్లు, ఈవెంట్ వేదికకు మంజూరు చేసిన అనుమతులు, టీవీకే పార్టీ వాదనలు, తమిళనాడు ప్రభుత్వ వాదనలపై తాము దర్యాప్తు చేస్తున్నామని అధికారులు చెప్పారు.

## సీఈసీపై అభిశంసన తీర్మానం..?

నోటీసు రెడీ చేసిన విపక్షాలు



3లో..

# సాయుధ దళాల్లో నారీమణుల సంఖ్య పెరుగుతుంది : కేంద్రం

**టి మీడియా ,మార్చి 9 ,ఢిల్లీ బ్యూరో :**

భారత సాయుధ దళాల్లో మహిళా అధికారుల సంఖ్యపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల చేసింది. 2014 నాటికి దేశ సాయుధ దళాల్లో 3,000 మందే మహిళా ఆఫీసర్లు ఉండగా, ఇప్పుడీ సంఖ్య 11వేలు దాటిందని వెల్లడించింది. కేవలం సంఖ్యాపరంగానే కాకుండా, సంస్థాగతంగానూ మహిళలకు సాయుధ దళాల్లో ప్రాధాన్యత పెరిగిందని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాల వేళ ఈ గణాంకాలతో ఒక ఫ్యాక్ట్ షీట్‌ను కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) విడుదల చేసింది. ఆర్మీ, నేవీ, వాయుసేనలలో మహిళలు అందిస్తున్న సేవలతో ముడిపడిన సమాచారాన్ని తెలియజేసింది. ప్రస్తుతం జరుగుతున్న సంస్కరణల ఊతంతో భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో మహిళామణుల సంఖ్య భారీ స్థాయికి పెరుగుతుందని పేర్కొంది. నారీశక్తికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, లింగ సమానత్వ సాధనకు చేస్తున్న సంస్థాగత సంస్కరణలు ఈ దిశగా బాటలు వేస్తాయని తెలిపింది.

**పీఐబీ ఫ్యాక్ట్ షీట్‌లోని కీలక అంశాలివీ**

నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లోకి మహిళల ప్రవేశాలు గణనీయంగా పెరిగాయి. 2025 మేలో 17 మంది మహిళా కేడెట్లు, 2025 నవంబరులో 15 మంది మహిళా కేడెట్లు ఎన్‌డీఏ నుంచి పాసౌట్ అయ్యారు. భారత సాయుధ దళాల్లో సీనియర్ లీడర్‌షిప్, ఆపరేషనల్ కమాండ్ హోదాల్లో ఇప్పుడు మహిళా ఆఫీసర్లు ఉన్నారు. లెఫ్టినెంట్ జనరల్ ర్యాంక్, ఫైటర్ పైలట్లు, కీలక యూనిట్ల కమాండర్లు వంటి బాధ్యతలను మహిళలు నిర్వర్తిస్తున్నారు. సాయుధ దళాల్లో మహిళలకు అవకాశాలు పెరుగుతుండటంతో భారత రక్షణ విభాగం ప్రొఫెషనలిజానికి, అంకితభావానికి మారుపేరుగా నిలుస్తోంది. గత దశాబ్ద కాలంలో భారత సాయుధ దళాల మధ్య సమన్వయం బాగా పెరిగింది. వాటిలో సంస్థాగత మార్పులు పెద్దఎత్తున జరిగాయి. గతంలో సాయుధ దళాల్లోని మెడికల్, నర్సింగ్ విభాగాల్లోనే



మహిళలకు జాబ్స్ ఇచ్చేవారు. కేంద్ర ప్రభుత్వం విధానపరమైన మార్పులు చేయడంతో, వనితలు ఇప్పుడు సైనిక ఆఫీసర్లు కూడా అవుతున్నారు.

మహిళలకు ప్రోత్సాహం, ప్రాధాన్యత, లింగ సమానత్వ సాధన, ఉద్యోగ అవకాశాల కల్పన వంటి వాటిపై కేంద్ర సర్కారు ఫోకస్ పెట్టింది. ఇందువల్లే ఈ మార్పు సాధ్యమైంది. భారత త్రివిధ దళాల్లోని కమాండింగ్ హోదాల్లో వ్యూహాత్మక వ్యవహారాలు, నిర్ణయాలను తీసుకునే బాధ్యతలను మహిళా ఆఫీసర్లు నిర్వర్తిస్తున్నారు. దీనివల్ల భారత రక్షణ దళాల సామర్థ్యాలు ఇనుమడించాయి.

1958లో తొలిసారిగా భారత ఆర్మీ మెడికల్ కార్ప్స్‌లో పురుషులతో సమానంగా మహిళలనూ భర్తీ చేసుకునే నిబంధనలను అమల్లోకి తెచ్చారు.

1992 నుంచి భారత సాయుధ దళాల్లో ఆఫీసర్ స్థాయుల్లో మహిళలకు ఉద్యోగాలు ఇవ్వడాన్ని మొదలుపెట్టారు. వుమెన్ స్పెషల్ ఎంట్రీ స్కీం అప్పటి నుంచే అమలవుతోంది. అయితే మహిళలను నాన్ – కంబాట్ విభాగాల్లో నియమించేవారు. కారుణ్య నియామకాల్లో భాగంగా ఈ స్కీం ద్వారా ఆర్మీలో చేరే అవకాశాన్ని, అమరులైన సైనికుల భార్యలకూ కల్పించారు. 1992లోనే తొలిసారిగా మహిళా ఆఫీసర్లను భారత నేవీ నియమించుకుంది. వాయుసేన సైతం షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా ఫ్లయింగ్, టెక్నికల్, నాన్ టెక్నికల్ విభాగాల్లో మహిళలకు అవకాశాలు ఇవ్వడం ఆరంభించింది. 1992లో చేసిన ఈ సంస్కరణలు భారతదేశ రక్షణ విధానంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేశాయి. అన్ని సాయుధ దళాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే కసరత్తుకు పునాది వేసింది. దీర్ఘకాలిక కెరీర్ సుస్థిరత కోసం సాయుధ దళాల్లోని మహిళా ఆఫీసర్లకు ప్రస్తుతం 12 ఆర్మ్స్ అండ్ సర్వీసెస్‌లో పర్మినెంట్ కమిషనింగ్ మంజూరు చేస్తున్నారు. ఆర్మీ మెడికల్ కార్ప్స్, ఆర్మీ డెంటల్ కార్ప్స్, మిలిటరీ నర్సింగ్ సర్వీసులోనూ వారికి పర్మినెంట్ కమిషనింగ్ ఇస్తున్నారు. ఇప్పుడు భారత యుద్ధ నౌకలపైనా మహిళా ఆఫీసర్లను మోహరిస్తున్నారు. నేవీలో పైలట్లుగా, నావల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్లుగానూ వారు సేవలను అందిస్తున్నారు. నేవీలోని ఒక్క జలాంతర్గాముల విభాగంలో తప్ప మిగతా అన్ని విభాగాల్లోనూ మహిళలకు ఆఫీసర్లుగా, అగ్నివీర్‌లుగా అవకాశాలు ఇస్తున్నారు. రిమోట్‌లీ పైలటెడ్ ఎయిర్ క్రాఫ్ట్ విభాగంలోకి కూడా మహిళలు చేరుతున్నారు. 2021లో తొలిసారిగా ఈ విభాగంలోకి ఒక మహిళా ఆఫీసర్ చేరారు.

10ం2, బీటెక్ ఎంట్రీ స్కీం ద్వారా భారత నావల్ అకాడమీలో కేడెట్లుగా చేరేందుకు 2024 జనవరి నుంచి మహిళలకు అవకాశాన్ని ఇస్తున్నారు. భారత వాయుసేనలో కంబాట్ సపోర్ట్ హోదాల్లో మహిళా ఆఫీసర్లను నియమించే ప్రక్రియ తొలిసారి ప్రయోగాత్మకంగా 2015లో మొదలైంది. 2022 నుంచి ఈ నియామకాల ప్రక్రియను ఒక పర్మినెంట్ స్కీంగా మార్చారు. దీంతో కంబాట్ విభాగాల్లో పురుషులతో సమానంగా అవకాశాలను అందుకునేందుకు మహిళలకు మార్గం సుగమమైంది.

# మరో నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు

**టి మీడియా ,మార్చి 9 , రాజమండ్రి :**



హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు ఔటర్ రింగ్ రోడ్ తీసుకురావాలని ఏపీ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడంతో పాటు, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే రాజమండ్రికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రాణాళికలు సిద్ధం చేస్తున్నారు. అయితే ఇదే అంశంపై అధికారులతో మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుడా ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ కొన్నిసూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం విషయంలో కొన్ని మార్పులు చేయాల్సి ఉందని.. కొన్ని గ్రామాలను ఈ జాబితా నుంచి తప్పించి రింగ్ రోడ్డు విస్తీర్ణం తప్పించాలని సూచించారట. అయితే మొదటి ప్లాన్ ప్రకారం ఈ ఔటర్ రింగ్ రోడ్డు రాజమండ్రిలోని మధురపూడి, ఎయిర్ పోర్టు రోడ్డును కలుపుతూ.. 'రాజానగరం, దివాన్‌చెరువు, శ్రీరాంపురం, సంపత్‌నగర్, పుణ్యక్షేత్రం, నామవరం మీదుగా కడియం' వరకు వెళ్లాల్సి ఉంది. ఈ మెత్తం దూరంగా 35 కిలోమీటర్లు కానుంది. కానీ తాజా నిర్ణయం, ప్రతిపాదన ప్రకారం ఈ మొత్తం 24 కిలోమీటర్లకు తగ్గనుందట. ఈ రోడ్డు నిర్మాణానికి గతంలో 1500 ఎకరాల భూమి అవసరం అవుతుండగా..ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం కేవలం 6 నుంచి 8 వందల ఎకరాలు భూమిని సేకరిస్తే సరిపోతుంది. అయితే ఈ ప్రతిపాదనకు ఇంకా ఆమోదం లభించలేదు. అయితే ప్రతస్తుం చెన్నై–కోల్‌కతా నేషనల్ హైవే 16 రాజానగరం, దివాన్‌చెరువు, లాలాచెరువు మీదుగా వెళుతోంది. అంతేకాదు రాజమండ్రిని ఆనుకొని గుండుగొలను హైవే కూడా ఉంది. ఈ కారణంగా నగరంలో ట్రాఫిక్ సమ్యలు పెరిగిపోతున్నాయి. ఒక వేళ రాజమండ్రి నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు వస్తే ఈ ట్రాఫిక్ సమస్యలు అన్ని తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు.

# టోర్నమెంట్‌కి ప్రాతినిధ్యం

**టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :**




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్ల మినీ స్టేడియంలో పురుషుల జిల్లా జట్టు ఎంపికలు ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎంపికల్లో ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొనగా, వనపర్తి జిల్లాకు చెందిన ఉమా శంకర్ తండ్రి వెంకటేష్ హరి ప్రసాద్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి అద్భుత ప్రదర్శన కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ క్రీడాకారులు ఈ నెల మార్చి 13 నుండి 15 వరకు హైదరాబాద్‌లోని చింతల్ బస్తీ క్రీడా మైదానంలో జరగనున్న 54వ తెలంగాణ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్, పీడీ సంసర్ అలీ తెలియజేస్తూ ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.



# తహాసిల్దార్‌కి సన్మానం

**టీ మీడియా ,మార్చి 9,పెబ్బేరు:**

సోమవారం పెబ్బేర్ మండలానికి నూతనంగా వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ పట్టణ రూరల్ నాయకులు.

# స్థలం ఇచ్చిన మాజీ మార్కెట్ చైర్మన్

**టీ మీడియా, మార్చి 9 ,పెబ్బేరు:**



సోమవారం పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామానికి తన వ్యక్తిగత పని మీద వచ్చిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డిని కలిసిన గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు అంగన్వాడీ భవనం కోసం స్థలం కోసం సంప్రదించగా సానుకూలంగా స్పందిస్తూ తన స్వంత ప్లాట్లలో రెండు ప్లాట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు .అడిగిన వెంటనే లేదనకుండా స్థలం ఇచ్చిన గౌని బుచ్చారెడ్డి కి రాంపురం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# గంగమ్మ తల్లి ప్రతిష్టా మహోత్సవం

**టీ మీడియా ,మార్చి 9,పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణంలోని మిట్ట ఆంజనేయ స్వామి ఆలయం ప్రక్కన ముదిరాజ్ మత్స్య కారులకు ఇలవేల్పు గంగమ్మ తల్లి నూతన ప్రతిష్ఠ లో బాగంగా తేదీ10 మంగళవారం ఉదయం 9 గంటల నుండి యాగశాల ప్రవేశం వంటి పూజా కార్యక్రమం సాయంకాలం నుండి విగ్రహాల జలాధివాసం పూజ భజన కార్యక్రమాలు తేదీ11 బుధవారం ఉదయం నుండి గణపతి నవగ్రహ వాస్తు కలశ దుర్గా హోమాలు గంగాదేవి విశేష యజ్ఞం జరుగును.సాయంకాలం 4-00 గంటల నుండి గంగాదేవి ప్రతిష్ట విగ్రహమును పెబ్బేరు పట్టణ పురవీధులగుండ శోభయాత్ర నిర్వహించబడును అనంతరం ధాన్యాధివాసంశయనాదివాసంభజన వంటి కార్యక్రమాలు నిర్వహించబడును.తేదీ12బుధవారం ఉదయం 8 గంటల నుంచి వివిధ హోమాలు 10-39 నిమిషాలకు గంగమ్మ తల్లి యంత్ర ప్రతిష్ఠాపన అనంతరం విగ్రహ ప్రతిష్ట పూర్ణాహుతి వివిధ పూజ కార్యక్రమాలు ఉంటాయి మధ్యాహ్నం 1-00 గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద కార్యక్రమాలు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడును. మధ్యాహ్నం 2-00 గంటలనుండి ముదిరాజ్ మహిళా మణులచే బోనాల సమర్పణ ఉంటుంది కావున పైన తెలిపిన కార్యక్రమాలకు పెబ్బేరు పట్టణ ముదిరాజ్ కుటుంబ సభ్యులు పెబ్బేరు పట్టణ ప్రజలందరూ విచ్చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరడమైనది .ఆహ్వానించువారు ఉత్సవ కమిటీ , మత్స్య సహకార సంఘశీ , ముదిరాజ్ యువజన సంఘం, పెబ్బేరు గ్రామ పెద్దలు ప్రజలు.వ



# మృతుడి కుటుంబానికి సహాయం

**టీ మీడియా, మార్చి9,పెబ్బేరు :**

పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పైగేరి కురుమన్న ఇటీవల మరణించడం జరిగింది .పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ గుమ్మడం గ్రామ నాయకులు అందరు కలిసి 45 000వేల రూపాయలను దశ దిన కర్మ ఖర్చులకోసం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లోమండల అధ్యక్షులు వనం రాములు ,బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు రాజశేఖర్, సాయినాధ్, మధు, వడ్డె రమేష్ ,సర్పంచ్ నగేష్ ,చెన్నయ్య, బాలస్వామి, ఈశ్వరయ్య ,శివ బాలస్వామి, వడ్డె శేఖర్ ,పాలెం సీను, తదితరులు పాల్గొన్నారు.

# అలంకార ప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

- **ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు**

**టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ కొద్ది నెలలుగా పని చేయకపోవడంతో జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో రద్దీ పెరగడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. తక్షణమే ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ పోలీసులు, ఎమ్మెల్యే కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. వాహనాల రాకపోకలపై నియంత్రణ లేకపోవడం సమస్యగా మారింది. రద్దీ బాగా పెరగడం, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటం, వాహనాలను పట్టణంలోని ప్రధాన రాహదారిపై అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు తలెత్తు తున్నాయి. పట్టణంలో ప్రధాన కూడలి రాజీవ్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసినా అది ఎప్పుడు పనిచేస్తుందో లేదో కూడా తెలియదు. గత కొద్ది నెలలుగా అది వృధాగా పడి వుంది. ఇతర కూడళ్లలో సిగ్నల్స్, పోలీసులు లేకపోవడంతో వాహనాలను ఇష్టారీతిలో నడుపుతున్నారు. వనపర్తి జిల్లాగా ఏర్పాటు చేసిన తరువాత పట్టణంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. జిల్లా నలుమూలల నుంచి వివిధ పనుల కోసం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వచ్చేవారు. పరిసర మండలాల నుంచి వివిధ అవసరాల కోసం వస్తుండటంతో పట్టణంలో రద్దీ బాగా పెరిగింది. బస్టాండ్ దగ్గర రహదారి ఎప్పుడు రద్దీగా ఉంటుంది. ఆగతాయిలీ హద్దు అదుపు లేకుండా వాహనాలను నడుపుతున్నారు. అక్కడే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయక పోవడం, ఆ పరిసరాలలో పోలీసుల ఆనవాళ్లు కూడా కనిపించకపోవడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. అదే విధంగా గాంధీచౌక్, అంబేద్కర్ , వివేకానంద చౌరస్తాలలో కూడా ఇదే పరిస్థితి. ట్రాఫిక్ సమస్యతో పట్టణవాసుల సతమతం అవుతున్నారు. రోడ్డు దాటాలంటే వృద్ధులు, వికలాంగులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఇష్టానుసారంగా వాహన దారుల రాకపోకలు సాగిస్తూప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టణంలో చాలా కాలంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ పని చేయడం లేదు. దీంతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఆలంకారప్రాయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ పని చేయక మితిమీరిన వేగంతో వచ్చే వాహనాలు, ఇష్టానుసారంగా వాహన రాకపోకలతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా పనిచేసేలా చూడాల్సిన అవసరం ఉంది,తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు తగ్గుతాయని జిల్లా, పరిసర మండలాల ప్రజలు కోరుతున్నారు.

# ఆశ్రమం నడిపేది క్రిస్టియన్స్..

- **అంత్యక్రియలు చేసింది ముస్లింలు**

**టి మీడియా ,మార్చి 9 , హిందూపురం :**



తల్లి నవమాసాలు మోసి బిడ్డలకు జన్మనిస్తే... తండ్రి జీవితాంతం కష్టపడి వారిని పెంచి పెద్ద చేస్తాడు. అలాంటి తండ్రి వృద్ధాప్యంలో బిడ్డలా మారి తన పిల్లలపై ఆధారపడాల్సి వస్తుంది. కానీ కొన్నిసార్లు ఆ పిల్లలే తల్లిదండ్రులను మరిచిపోతున్నారు. అలాంటి హృదయ విదారక ఘటన శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో చోటుచేసుకుంది. అనంతపురం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి సిద్ధన్న వృద్ధాప్యంలో హిందూపురం సమీపంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ జీవిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నప్పటికీ, వృద్ధాశ్రమంలోనే రోజులు గడుపుతున్నాడు. ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సిద్ధన్న అక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆయన కుమార్తెలకు ఫోన్ ద్వారా తెలియజేసి, వచ్చి తండ్రి మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. అయితే ఆశ్చర్యకరంగా ఆ ఇద్దరు కుమార్తెలు తాము రావడం సాధ్యం కాదని, వృద్ధాశ్రమ నిర్వాహకులే అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పినట్లు తెలుస్తోంది. ఎంత ప్రయత్నించినా కుటుంబ సభ్యులు ఎవరూ రాకపోవడంతో, వృద్ధాశ్రమ నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కలిసి సిద్ధన్నకు హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి మృతదేహం, అంత్యక్రియల ఫోటోలను కూడా ఆయన కుమార్తెలకు పంపినట్లు వృద్ధాశ్రమ నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు చూసుకోవడం, ఆఖరికి వారు చనిపోయినప్పుడు కుటుంబ సభ్యులే అంత్యక్రియలు నిర్వహించడం సహజం. కానీ ఈ ఘటనలో కుమార్తెలు కూడా రాకపోవడం వృద్ధాశ్రమంలోని వారిని తీవ్రంగా కలిచివేసింది. ఈ సంఘటన అక్కడ ఉన్న వారందరినీ కంటతడి పెట్టించింది.

# అంతుచిక్కని వైరస్

- **వేల సంఖ్యలో మృత్యువాత..**


**టి మీడియా ,మార్చి 9 , పెద్దకొత్తపల్లి :**



నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లిలో బాయిలర్ కోళ్లు వేలసంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. రెండు ఫౌల్ట్రీ ఫామ్స్‌లో అంతుచిక్కని వైరస్‌తో పెద్దఎత్తున చనిపోతున్నాయి. గత మూడ్రోజులుగా వేల సంఖ్యలో కోళ్లు మరణించాయని వాపోతున్నారు ఫౌల్ట్రీ రైతులు. ఇప్పటివరకు 10 వేల కోళ్లు మృత్యువాత పడినట్లు పేర్కొంటున్నారు. అయితే ఎందుకు చనిపోతున్నాయో తెలియడం లేదంటున్నారు. రోజురోజుకీ ఈ సంఖ్య పెరుగుతోందని, దీని గురించి అధికారులు చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. అంతుచిక్కని వైరస్‌తో తెలంగాణ వ్యాప్తంగా లక్షల కోళ్లు చనిపోయినట్టు ఫౌల్ట్రీ రైతులు అంటున్నారు. కోళ్ల శాంపిల్స్‌ను తీసి ల్యాబ్స్‌కి పంపించారు. కోళ్ల మృతితో భారీగా నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం చిన్నపురావుపల్లిలో ఉన్న ఓ ఫారంలో 5 వేల కోళ్లు చనిపోగా.. నాగర్‌కర్నూల్ మండలంలోని రాంరెడ్డిపల్లి తండాలో 1,500 కోళ్లు, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో మరో 4 వేల వరకు కోళ్లు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కోళ్ల మృతికి కారణమైన వైరస్‌ను గుర్తించేందుకు శాంపిళ్లను సేకరించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై ఫోరెన్సిక్ నిపుణుల బృందం కూడా కోళ్ల నమూనాలను సేకరించి, వైరస్ రకాన్ని నిర్ధారించేందుకు పూర్తిస్థాయిలో పరిశోధనలు జరపనుంది.

# పన్ను కట్టండి.. వెండి నాణేలు గెలవండి

**టి మీడియా ,మార్చి 9 , జె.పంగులూరు :**




పన్ను చెల్లింపుదారులకు బంపర్ ఆఫర్.. సకాలంలో ఇంటి పన్ను కడితే 10 గ్రాముల వెండి కాయిన్స్ సొంతం చేసుకునే అవకాశం... ఇదేదో వినూత్నంగా ఉంది కదూ... సాధారణంగా షాపింగ్ మాల్స్, ఇతర వాణిజ్య ఉపకరణాల దుకాణదారులు తమ దగ్గర వస్తువులు కొంటే బంపర్ డ్రా తీసి విలువైన బహుమతులు అందిస్తామంటూ ప్రకటనలు చేస్తుంటారు. అయితే ఓ పంచాయతీ అధికారులు పేరుకుపోయిన పన్నులు వసూలు చేసేందుకు ఇదే విధానాన్ని అవలంబిస్తున్నారు. పన్ను బకాయిలు చెల్లించండి, లక్కీ డ్రాలో వెండి నాణేలు తీసుకెళ్ళండంటూ వినూత్నంగా వసూళ్ళ సాధన కోసం ప్రచారం చేస్తున్నారు.ప్రకాశం జిల్లా జె.పంగులూరు మండలం చందలూరు గ్రామ పంచాయతీ పన్ను వసూళ్లలో వేగం పెంచేందుకు ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. పెండింగ్‌లో ఉన్న పన్నులను త్వరగా వసూలు చేసేందుకు ప్రజలకు ఆకర్షణీయమైన బహుమతులను ప్రకటించింది. 2025-26 సంవత్సరానికి గానూ పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను నీటి పన్ను బకాయిలను మార్చి 15, 2026 లోపు చెల్లించిన వారు ఈ లక్కీ డ్రాకు అర్హులుగా ఎంపిక చేస్తామని చెబుతున్నారు... సకాలంలో పన్నులు, బకాయిలు చెల్లించిన వారికి లక్కీ డ్రా నిర్వహిస్తారు... లక్కీ డ్రా ద్వారా ఎంపికైన మొదటి ముగ్గురు విజేతలకు తల 10 గ్రాముల చొప్పున వెండి నాణేలను బహుమతిగా అందజేయనున్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ కోరుతున్నారు.



# పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సమూచిత స్థానం

**టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :**

శ్రీరంగాపురం మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి హాజరైన పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సమూచిత స్థానం. శ్రీరంగాపురం మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి హాజరైన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకి ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న అందరికీ సంబంధిత స్థానం కల్పించడం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రస్తుతం పార్టీ తరఫున నిర్వహిస్తున్న ఈ ఎన్నికలో బూత్ స్థాయి అధ్యక్షులను నియమిస్తున్నామని బూతు స్థాయి అధ్యక్షుడికి గ్రామ అధ్యక్షుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని వారు గ్రామ సర్పంచ్ తో సమానమని ఆ విధంగా పార్టీని బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ నేడు ముందుకు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఒక్కొక్క కమిటీలో 21 మంది ఉంటారని ఆ విధంగా కమిటీ ఏర్పాటు ఉంటుందన్నట్లు వారు తెలిపారు.పార్టీలో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వకుండా నిర్లక్ష్య వహించే వారి మాటలు అలాంటి వారిని దూరం పెట్టడం మంచిదని వారు చెప్పారు.ఎక్కడ పార్టీ కార్యక్రమం జరుగుతుందని తెలిసిన వెంటనే స్థానిక నాయకులందరూ తప్పకుండా హాజరయ్యే విధంగా ఉండాలని వారు సూచించారు.అందరూ ఒకటే మాటగా ఉంటూ ముందుకెళితే దేన్నైనా సాధిస్తామని ప్రతిపక్షాలకు ఎక్కడ కూడా తావు లేకుండా ప్రతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు యువకులు కలిసి రావాలని వారు సూచించారు.నేడు ఎన్నుకునే వారికోసం పార్టీ తరపున ప్రత్యేకంగా ఉంటే జూమ్ కాల్ వాట్సాప్ లాంటి వాటిపై అవగాహన కల్పించుకోవాలని వారు సూచించారు.ఈ సందర్భంగా వారు మండల కమిటీకి సంబంధించిన ఆశావాహుల పేర్లను వారు నమోదు చేసుకున్నారు మండల కమిటీని వెంటనే ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దిలేటి, జిల్లా మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు రాములు యాదవ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓబీసీ జనరల్ సెక్రెటరీ కోట్ల రవి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, న్యాయవాది తిరుపతయ్య మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు సవాల్‌గా మారిన ఆపరేషన్ గణపతి

• ఆచూకీ కోసం ప్రభుత్వాల కంటి మీద కునుకు లేదు

టి మీడియా ,మార్చి 9 ,హైదరాబాద్ బ్యూరో :

ఆపరేషన్ గణపతి ప్రస్తుతం తెలంగాణ పోలీసుల ముందున్న అతి పెద్ద సవాల్. నాలుగు దశాబ్దాలకు పైగా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన గణపతి ఆచూకీ ఇప్పటికీ తెలుసుకోలేకపోవడం ప్రభుత్వాలు వెలితిగానే భావిస్తున్నాయి. ఇటీవల దిల్లీలో జరిగిన సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్?షా కూడా గణపతి గురించి ప్రత్యేకంగా చర్చించారు.అంతేకాదు లొంగిపోయేలా చూడాల్సిన బాధ్యత మీదేనంటూ తెలంగాణ పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అయితే ఇటీవల మావోయిస్టులు భారీగా లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్?రెడ్డి సైతం గణపతి లొంగిపోవాలని పిలుపునివ్వడం తెలిసిన విషయమే. గణపతిని పట్టుకోగలిగితే మావోయిస్టు ఉద్యమాన్ని సంపూర్ణంగా నిర్మూలించినట్లవుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు తెలంగాణ పోలీసులు ఆయన ఆచూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**మరి ఇన్నేళ్లుగా ఎక్కడున్నట్లు ..?**

దాదాపు 8 ఏళ్ల క్రితం నాయకత్వం నుంచి స్వచ్ఛందంగా ఆయనే వైదొలిగే వరకూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా పని చేశారు గణపతి అలియాస్? ముప్పాళ్ల లక్ష్మణరావు. వామపక్ష తీవ్రవాదం దేశంలోని 12 రాష్ట్రాలకు విస్తరించడంలో గణపతిది కీలక పాత్ర ఉంది. ఇటీవల కేంద్రం చేపట్టిన ఆపరేషన్? కగార్?? ఫలితంగా చాలా మంది మావోయిస్టులు ఎన్?కౌంటర్లలో మృతి చెందారు. అగ్రనేతలు సహా వందల మంది లొంగిపోయారు.

**నేపాల్‌లో ఉన్నాడని పోలీసుల అంచనా**

దీని వల్ల ఉద్యమం చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం దేశంలో కేవలం 11 పోలీస్?స్టేషన్ల వరకే





పరిమితమైపోయింది. ఇంత చేసినా పోలీసులకు గణపతి ఆచూకీ మాత్రం దొరకనే లేదు. గణపతితో సన్నిహిత సంబంధాలు ఉండి, ఇటీవల లొంగిపోయిన అగ్రనేతలతో పాటు ఆయనకు గన్?మెన్లుగా పని చేసిన వారినీ ప్రస్తుతం పోలీసులు విచారిస్తున్నారు. దాదాపుగా వాళ్లు గణపతిని చూసి ఏడెనిమిది నెలలైందని పలువురు చెప్పినట్లు తెలుస్తోంది. ఆయనను అబూజ్?మడ్? నుంచి బిహార్?కు తరలించామని, ఆ తర్వాత అక్కడి నుంచి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పుడు మాత్రం గణపతి బిహార్? మీదుగా నేపాల్? వెళ్లి ఉంటారని పోలీసుల అంచనా.

**ముందే అంచనా వేశారా..?**

పోలీసులకు ఇటీవల అందిన సమాచారం ప్రకారం ఉద్యమానికి గడ్డుకాలం మొదలైందని దాదాపు రెండు సంవత్సరాల కిందటే గణపతి గుర్తించినట్లు తెలిపారు. ఈ ఉద్దేశంతోనే ఆయన ముందే తప్పించుకున్నారని భావిస్తున్నారు. దీనిలో భాగంగానే ఆయన మొబైల్?, డిజిటల్? ఉపకరణాలేవీ లేకుండా తనను తాను బందీ చేసుకున్నారు. ఇలా తన సహచరులకూ ఆయన ఉనికి తెలియకుండా తరచూ ప్రదేశాలు మార్చుతూ అజ్ఞాతంలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఆయన వయసు ఇప్పుడు 76 ఏళ్లు ఉంటుంది. ఈ పరిస్థితిలో అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న గణపతి ఎక్కువ దూరం వెళ్లి ఉండడని, వైద్యం అందుబాటులో ఉండే ప్రాంతంలోనే అజ్ఞాన జీవితం గడుపుతుండవచ్చని అర్థమవుతుంది.

**లొంగిపోతే మెరుగైన సదుపాయాలు :**

ఇటీవల రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీతో పాటు ఆరోగ్య భద్రత కార్డు కల్పిస్తామని రేవంత్? రెడ్డి తెలిపారు. అలాగే వారికి నిమ్స్? వంటి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మావోయిస్టుల హోదాలకు తగినట్టుగా ప్యాకేజీ కల్పిస్తామని చెప్తున్నామని, వారికి ఇంటి స్థలంతో పాటుగా ఇందిరమ్మ ఇల్లు కల్పించేందుకు సర్కారు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో భూమి లభ్యత కష్టంగా ఉన్నందున సాగుభూమి ఇవ్వటంపై ఎలాంటి హామీ ఇవ్వలేనని, హింసకు ఛాన్స్? లేదని, అక్రమంగా ఆయుధాలు కలిగి ఉంటే సహించేది లేదని తెలిపారు. అంతేకాదు కొందరు ఇప్పటికే రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులు అయ్యారని, సీతక్క లాంటి వాళ్లు రాష్ట్ర మంత్రి కూడా అయ్యారని గుర్తు చేశారు.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

• సెన్సెక్స్ 2,400 పాయింట్లు పతనం

టి మీడియా ,మార్చి 9 , ముంబై :



ఇండియన్ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గతవారం నష్టాల్లోనే ముగిసిన ట్రేడింగ్ సోమవారం ఉదయం కూడా నష్టాల్లోనే ప్రారంభమైంది. ఉదయం 9.28 గంటల సమయంలో సెన్సెక్స్ ఏకంగా 2,444.51 పాయింట్లు నష్టపోయి, 76,474.39 పాయింట్ల వద్ద కొనసాగింది. నిఫ్టీ కూడా 729.90 పాయింట్లు నష్టపోయి 23,720.55 పాయింట్ల వద్ద కొనసాగింది. దీంతో ట్రేడింగ్ ప్రారంభమైన పది నిమిషాల్లోనే దాదాపు రూ.12 లక్షల కోట్లకుపైగా ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది.అంతర్జాతీయ పరిణామాలు, గల్ఫ్ యుద్ధం, చమురు ధరలు పెరగడం వంటివి స్టాక్ మార్కెట్ల నష్టానికి కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. మరోవైపు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా భారీగా తగ్గింది. ప్రస్తుతం రూపాయి 92.25 వద్ద కొనసాగుతోంది. మార్కెట్ ప్రారంభా కాగానే ఇన్వెస్టర్లు ఎక్కువగా అమ్మకాలకు పాల్పడ్డారు. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కారణంగా ఇండియాలో చమురు ధరలు పెరిగే అవకాశం ఉంది. చమురు ధరల దెబ్బకి మార్కెట్ మరింత దిగజారే అవకాశం ఉందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణుడు డా.విజయ్ కుమార్ అన్నారు. చమురు ధరల ప్రభావం సామాన్యుడిపై పడితే ద్రవ్యోల్బణం కూడా భారీగా పెరుగుతుంది. ప్రస్తుతం బ్యారెల్ ముడి చమురు ధర 100 డాలర్లు దాటింది. మరోవైపు ఆసియన్ మార్కెట్లు కూపడా నష్టాల్లోనే కొనసాగుతున్నాయి.అందులోనూ సౌత్ కొరియా కొస్పి వరుసగా 4 సెషన్లలో రెండోసారి సర్క్యూట్ బ్రేకర్‌ను తాకింది. దీంతో 8 శాతం సూచీ పడిపోయింది. ఫలితంగా 20 నిమిషాలపాటు ట్రేడింగ్ నిలిపివేశారు. జపాన్ నిక్కీ, అమెరికన్ మార్కెట్లు కూడా నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నిఫ్టీలో కోల్ ఇండియా స్టాక్ ఒక్కటే లాభాల్లో ట్రేడవుతోంది. టాటా స్టీల్, మారుతీ సుజుకి, ఎస్‌బీఐ, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ పరిణామాలు మార్కెట్లపై దీర్ఘకాలిక ప్రభావం చూపబోవని, అందువల్ల పెట్టుబడిదారులు ఓపికతో ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్

**(మొదటిపేజీ తరువాయి..)**

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్?లో పర్యటిస్తోంది. ఆ బృందంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్?బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా ఉన్నారు.బంగాల్?లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన తర్వాత ఈ బృందం మార్చి 10న దిల్లీకి తిరిగి వెళ్లనుంది. అక్కడ ఎన్నికల ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల్లో సమీక్ష పూర్తి చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముందని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహకాలను ఎన్నికల కమిషన్ పరిశీలించింది. ఇప్పుడు బంగాల్? సమీక్ష అనంతరం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇప్పటికే ఆ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితులు కూడా ముగింపుకు చేరుకుంటున్నాయి. అసోం అసెంబ్లీ గడువు మే 20న ముగియనుంది. కేరళ అసెంబ్లీ కాలపరిమితి మే 23న ముగుస్తుంది. తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియనుండగా, బంగాల్ అసెంబ్లీ కాలపరిమితి మే 7న ముగియనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో పారదర్శకతను మరింత పెంచేందుకు ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది.

**ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు**

అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో జరిగే ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు ఆ విధానం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించగలుగుతారు. రిటర్నింగ్ ఆఫీసర్ , జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీంతో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలాచూడగలుగు తామనిఅధికారులు చెబుతున్నారు. ఇంతకుముందు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ విధానం అమలు చేసిన రాష్ట్రంగా బిహార్? నిలిచింది. గత ఏడాది చివర్లో అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేశారు. అంతకు ముందు వరకు కీలక పోలింగ్ కేంద్రాలతో పాటు మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 50 శాతం వరకు మాత్రమే వెబ్‌కాస్టింగ్ తప్పనిసరి ఉండేది. ఇక ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసే సమయంలో స్థానిక పండుగలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘాన్ని కోరాయి. ముఖ్యంగా అస్సాంలో జరిగిన సమావేశంలో పలువురు రాజకీయ పార్టీలు ఎన్నికలను ఒక దశలో లేదా గరిష్టంగా రెండు దశల్లో నిర్వహించాలని సూచించినట్లు సమాచారం.

**ఓటర్లను చురుకుగా**

అసోం త్వరలో జరగబోయే బిహు పండుగను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల తేదీలను నిర్ణయించాలని పార్టీలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ సూచనలను ఎన్నికల సంఘం గమనించిందని వర్గాలు తెలిపాయి. ఇక ఓటర్ల పాల్గొనికను పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా ఓటర్లను చురుకుగా ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది.

## రాజ్యసభ ఎంపీలుగా
## అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవం

**(మొదటిపేజీ తరువాయి..)**

మహబూబాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.

**రూ.45 లక్షల ఆదాయం**

నరేందర్? రెడ్డి దాఖలు చేసిన అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పులను వెల్లడించారు. తన వార్షికాదాయం రూ.6 లక్షలుగా చూపారు. 2024-25 ఆర్థిక ఏడాదికి రూ. 22 లక్షలకు పెరిగింది. ఆయన సతీమణి ఆదాయం రూ.10 లక్షలపైన ఉన్నట్లు పేర్కొన్నారు. హెచ్‌యూఎఫ్ ద్వారా మరో రూ.12 లక్షల ఆదాయం ఉన్నట్లు తెలిపారు. అంతా కలిపితే కుటుంబం మొత్తం వార్షిక ఆదాయం దాదాపు రూ.45 లక్షలుగా పేర్కొన్నారు.

**రేవంత్ రెడ్డికి వెన్నంటే ఉన్న వేం**

మొదటి నుంచీ టీడీపీలో ఉన్న వేం నరేందర్? రెడ్డికి రేవంత్? రెడ్డి కూడా ఆ పార్టీలో చేరాక ఆయనతో దగ్గరి సాన్నిహిత్యం ఏర్పడింది. తెలంగాణలో కాంగ్రెస్? పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే ప్రక్రియలో నరేందర్? రెడ్డి నాటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్? రెడ్డి వెన్నంటే ఉన్నారు. ఆర్థికసాయం దగ్గరి నుంచి మొదలుకొంటే అన్నింటిలో తొడున్నారని రాజకీయవర్గాల వారు మాట్లాడుకుంటుంటారు. గతంలోనే నరేందర్? రెడ్డిని ఎమ్మెల్సీ చేయాలని సీఎం ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. కానీ కాంగ్రెస్? పార్టీలో పదవులు తక్కువగా పోటీ ఎక్కువ. ఎంతంటే ఒక్క రాజ్యసభ సీటుకు ఏకంగా 16 మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోటీ పడ్డారంటే అర్థం చేసుకోవచ్చు.

## శ్రీ రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

జనం, మార్చి 9, వనపర్తి బ్యూరో :



వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం శ్రీ రంగనాయక స్వామి ఉత్సవాలలో భాగంగా సోమ వారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి పండ్లు ప్రసాదం అందజేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర , నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, పాడి పంటలతో, ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని వారు కోరారు.

## ప్రధానోపాధ్యాయులుగా జి నరసింహ గౌడ్

టీ మీడియా ,మార్చి 9,పెబ్బేరు:



సోమవారం పెబ్బేరు పట్టణంలోని జెడ్పీ హెచ్ ఎస్‌లో పూర్తిస్థాయి ప్రధాన ఉపాధ్యాయు నిగా బాధ్యతలు స్వీకరించిన జి నరసింహ గౌడ్ పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలలో పనిచేస్తున్న జి నరసింహా గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఉన్న జిహెచ్‌ఎం విష్ణువర్ధన్ రావు డిప్యూటేషన్ పై అమరచింత జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలకు వెళ్లారు దీంతో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టును అదే పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న జి నరసింహా గౌడ్ కు పూర్తి స్థాయి బాధ్యతలు తీసుకోవాలని విద్యాశాఖ జిల్లా అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో సోమవారం బాధ్యతలు తీసుకున్నట్లు జి నరసింహా గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వ్యవసాయ కుటుంబం నుంచి పెద్దల సభకు

## వేం నరేందర్ రెడ్డి ఆస్తులు, అప్పులు ఇవే

టి మీడియా ,మార్చి 9 ,హైదరాబాద్ బ్యూరో :



తెలంగాణ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వేం నరేందర్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన నాయకుడు. ఆయన మహబూబాబాద్ జిల్లా కే సముద్రం మండలం అర్వనపల్లి వాసి. అరవై ఏడేళ్ల వయస్సు కలిగిన ఆయనకు రాజకీయాల్లోనూ నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవమూ ఉంది. ఆయన రాజ్యసభ నామినేషన్ వేసిన సమయంలో అఫిడవిట్‌లో తన ఆస్తిపాస్తుల ముఖచిత్రాన్ని సైతం బయట పెట్టారు. అవేంటో ఈ కథనం ద్వారా చూద్దాం.

**కుటుంబ వార్షిక ఆదాయం నలభై ఐదు లక్షలు**

వేం నరేంద్ర రెడ్డి తాను వేసిన అఫిడవిట్‌లో అయిదేళ్ల కిందట తన వ్యక్తిగత ఆదాయం ఆరు లక్షల ముప్పై వేలు మాత్రమే ఉన్నట్లు చూపించారు. 2024-25 ఆర్థిక ఏడాదికి ఇరవై రెండు లక్షలకు పెరిగింది. ఆయన సతీమణి ఆదాయం పది లక్షలపైన ఉన్నట్లు అందులో పేర్కొన్నారు. హెచ్‌యూఎఫ్ ద్వారా మరో పన్నెండు లక్షలు ఆదాయం ఉన్నట్లు తెలిపారు. అంతా కలిపితే కూడా కుటుంబం మొత్తం వార్షిక ఆదాయం దాదాపు నలభై ఐదు లక్షలుగా పేర్కొన్నారు.

**పెట్టుబడుల రూపంలో ఉన్నవి :**

బ్యాంకు బాలెన్సులు, నగదు, నగలు కలిపితే అభ్యర్థి చేతిలో నలభై రెండు లక్షలు, సతీమణి దగ్గర రెండు కోట్ల ఇరవై ఏడు లక్షలు ఉన్నట్లు వివరించారు. ఆయన సతీమణి పేరున కోల్డ్ కేర్ లాజిస్టిక్స్?లో ఆరువందలు ఇరవై ఐదు వేల షేర్లు ఉన్నట్లు వాటి విలువ డెబ్బై ఐదు లక్షలుగా వెల్లడించారు. అస్త్రా కృష్ణ హాస్పిటాలిటీ, హెల్త్ సర్వీసెస్ పేర పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌లలో మరో ఇరవై లక్షల పెట్టుబడులు ఉన్నట్లు వివరించారు.

**వంశపారం పర్యంగా వచ్చినవి**

స్థిరాస్తుల విషయానికి వస్తే కుటుంబం మరింత బలంగా కనిపిస్తోంది. వేం? నరేంద్ర రెడ్డి భార్య పేరున కేసముద్రం వద్ద ఏడున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు దాని విలువ రెండు కోట్లుగా పేర్కొన్నారు. హెచ్‌యూఎఫ్ పేర అర్వనపల్లిలో పదిహేను ఎకరాలకుపైన వంశపారం పర్యంగా వచ్చిన పొలాలు ఉన్నట్లు వాటి విలువ మరో మూడున్నర కోట్లు ఉంటుందని వివరించారు. ఇక వరంగల్, హైదరాబాద్ మాధాపూర్, కే సముద్రంలో మూడు వ్యాపార కట్టడాలు ఉండగా వాటి విలువ సుమారు పదిహేడు కోట్లకుపైగా ఉంటుందని తెలిపారు. నివాస గృహాలు హనుమకొండ, హైదరాబాద్ గచ్చిబౌలి, కే సముద్రంలలో ఉన్నాయని చెప్పారు. వీటన్నింటి విలువతో కలిపి మొత్తం కుటుంబ స్థిరాస్తుల విలువ నలభై కోట్లకుపైగా ఉంటుందని స్పష్టం చేశారు.

**దాదాపు నలభై కోట్ల విలువైన ఆస్తులు**

ఇక అప్పుల విషయానికొస్తే అభ్యర్థి వేం నరేంద్ర రెడ్డి హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్‌కు ఇరవై నాలుగు లక్షల డెబ్భై తొమ్మిది వేలు, సతీమణి యాక్సెస్ బ్యాంక్‌కు నూట ముప్పై ఎనిమిది లక్షలు బాకీ ఉన్నట్లు తెలిపారు. ఈ అఫిడవిట్‌లో అత్యంత కీలకమైన విషయంగా చెప్పుకునేదేమిటని చూస్తే వేం నరేందర్ రెడ్డిపై ఒక్క క్రిమినల్ కేసు లేదు ఎటువంటి శిక్ష అనుభవించలేదని స్పష్టం చేశారు. సొంత ఆదాయం, సతీమణి వ్యాపారం, హెచ్‌యూఎఫ్ మూడు వనరుల నుంచి వచ్చే ఆదాయం దాదాపు నలభై కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉంటాయని వెల్లడించారు.

## సీఈసీపై అభిశంసన తీర్మానం..?

• నోటీసు రెడీ చేసిన విపక్షాలు

టి మీడియా ,మార్చి 9 ,ఢిల్లీ బ్యూరో :





మన దేశంలోనే తొలిసారిగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు విపక్ష పార్టీలు రెడీ అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన నోటీసు ముసాయిదా ఇప్పటికే సిద్ధమైందని, దీన్ని ఈ వారంలోనే లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్‌కు సమర్పించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అభిశంసన నోటీసు తయారీ ప్రక్రియలో భాగమైన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ సీనియర్ ఎంపీ ఒకరు ఈ వివరాలను తెలిపారంటూ పీటీఐ వార్తాసంస్థ సోమవారం ఒక కథనాన్ని ప్రచురించింది.

సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్‌ను తొలగించాలనే డిమాండ్‌తో కూడిన అభిశంసన తీర్మానం విషయంలో విపక్షాలన్నీ 100 శాతం కలిసికట్టుగా పనిచేస్తున్నాయని ఆ ఎంపీ తెలిపారు. భావసారూప్య పార్టీలన్నీ కలిసి సీఈసీ అభిశంసన నోటీసు, ఇతర ప్రణాళికలన్నీ సిద్ధం చేశాయని ఆయన చెప్పారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఈ నోటీసును ప్రవేశ పెట్టే విషయంలోనూ ఒక జట్టులా పనిచేయాలని విపక్షాలు నిర్ణయించాయని టీఎంసీ ఎంపీ వెల్లడించారు. సీఈసీ అనే గొప్ప పదవి విలువను తగ్గించేలా జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించారని ఆయన ఆరోపించారు.

**నోటీసుకు కాంగ్రెస్, టీఎంసీ మద్దతు**

ఈ అభిశంసన నోటీసుకు పార్లమెంటులో మద్దతు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. విపక్ష ఇండియా కూటమిలోని ఇతర పార్టీలూ ఇందుకు సిద్ధంగానే ఉన్నట్లు సమాచారం. ఇటీవలే దిల్లీలో మీడియా సమావేశం వేదికగా బంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడితే మద్దతు ఇస్తానని ఆమె తెలిపారు. బంగాల్‌లో నిర్వహించిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చాలామంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించారంటూ ప్రస్తుతం సీఎం మమత నిరవధిక ధర్నా చేస్తున్నారు.

# గంభీర్, బుమ్రాపై ప్రశంసలు కురిపించిన ధోనీ

టి మీడియా ,మార్చి 9 , ముంబై:



2026 టీ20 వరల్డ్‌కప్‌ను ఇండియా కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో సూర్యకుమార్ సేన 96 రన్స్ తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. టీ20 వరల్డ్‌కప్ టైటిల్‌ను మూడోసారి చేజిక్కించుకున్న టీమిండియా చరిత్రసృష్టించింది. అయితే 2007లో ఇండియాకు టీ20 వరల్డ్‌కప్ అందించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ.. ఇవాళ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. ప్రధాన కోచ్ గంభీర్‌తో పాటు బౌలర్ బుమ్రాపై ధోనీ తన మెసేజ్‌లో ప్రశంసలు కురిపించాడు. గంభీర్ తన కోచింగ్ నైపుణ్యంతో జట్టును విజయతీరాలకు తీసుకెళ్లినట్లు ధోనీ తన సందేశంలో పేర్కొన్నాడు. గంభీర్ తన బృందంతో అసాధారణ ప్రతిభను కనబరిచినట్లు తెలిపాడు. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్న జస్‌ప్రీత్ బుమ్రాను కూడా ధోనీ మెచ్చుకున్నాడు. బుమ్రా ఓ చాంపియన్ బౌలర్ అని తన మెసేజ్‌లో పేర్కొన్నాడు. బుమ్రా గురించి ఏమీ చెప్పకపోవడమే గొప్ప విషయమన్నాడు. భారత జట్టు అత్యద్భుతంగా రాణించిందని, అహ్మదాబాద్‌లో చరిత్ర సృష్టించారని, భారత బృందానికి, సపోర్ట్ స్టాఫ్‌కు తన మెసేజ్‌లో ధోనీ కంగ్రాట్స్ తెలిపాడు.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి ట్రోఫీని నిలబెట్టుకుంది టీమిండిచా. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు ఇది వరుసగా రెండో వరల్డ్ కప్ (2024 తర్వాత) కాగా స్వదేశంలో ఈ ట్రోఫీ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు సాధించింది. ఫైనల్‌లో సంజూ శాంసన్ (46 బంతుల్లో 89, 5 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) విధ్వంసకర మెరుపులతో భారత్.. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఛేదనలో బుమ్రా (4/15) పేస్ పదునుకు తోడు అక్షర్ పటేల్ (3/27) స్పిన్ మాయతో కివీస్ 19 ఓవర్లలో 159కే కుప్పకూలింది. టిమ్ సీఫర్ట్ (26 బంతుల్లో 52, 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (35 బంతుల్లో 43, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా మిగిలినవారంతా నిరాశపరిచారు. బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', శాంసన్‌కు(321 పరుగులు) 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు దక్కాయి.

## సకల జనుల సంక్షేమం కోసమే ఉపవాస దీక్షలు

• రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్రమైనది

టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :



సోదరభావంతో ఉగాది, రంజాన్ పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి అన్నారు. ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. మత పెద్దలతో ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ ధావత్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన దీక్షలు చేస్తారని కొనియాడారు.రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్.ప్రత్యూష, నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకురాలు డాక్టర్. ప్రత్యూష పాల్గొని ముస్లిం సోదరులను పేరు పేరున ఆప్యాయంగా పలకరించి అతిథి మర్యాదలు చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, గులాం ఖాదర్ ఖాన్, హారీఫ్, సమద్, సయ్యద్.జెమిల్, సయ్యద్.జహంగీర్, ఇమ్రాన్, యూసుఫ్, ఏ.కె.పాషా, ముద్దుసార్, నయ్యుం, అస్లాం,ఇంతియాజ్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్,గంధం. బాలపీర్,గంధం.పరంజ్యోతి,వెంకట్ సాగర్, చిట్యాల. రాము, కొల్లాపూర్. రాము,తదితరులు ,ఉన్నారు.